మనం
కడప | అన్నమయ్య

## ఏఐటియుసి ఆధ్వర్యంలో నేడు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 11, మనం న్యూస్
ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మాదరాజు గంగాధర్ ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గోడ కరపత్రాలను ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సార్వత్రిక సమ్మెలో ఆంధ్రప్రదేశ్‌లో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు అమలు చేయాలని పెండింగ్‌లో ఉన్న 46వేల క్లైములు నిధులు మంజూరు చేయాలని 55 సంవత్సరములు నిండిన ప్రతి కార్మికుడికి 6000 పెన్షన్ ఇవ్వాలని దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఒకే మాదిరి సంక్షేమ బోర్డు అమలు చేయడంతో పాటు ఈఎస్ఐ(వైద్యం) సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్ల కోసం సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నా మని ఇదే కాకుండా మన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు విషయంలో పరిష్కారం




చేయనట్లయితే సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12వ తేదీన అనగా నేడు మన దేశంలోని భవన నిర్మాణ కార్మికులు అందరూ కూడా ఒక్క రోజు సమ్మె చేయాలని ఈ రోజు పనులు చేయకుండా అందరూ నిరసన తెలియజేయాలని పిలుపునివ్వడం జరిగింది.





# ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## 7,20,000 ల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ - చమర్తి జగన్ మోహన్‌రాజు

రాజంపేట మనం న్యూస్ ఫిబ్రవరి 11 రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అనారోగ్య సమస్యలు, ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా చేయూతను ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు 7,20,00 ల చెక్కులను 9 మంది లబ్ధిదారులకు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు లబ్ధిదారులకు సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన



నాటి నుంచి పేద ప్రజల ఆరోగ్య సమస్యల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరంతరం ఆర్థిక సహాయం చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. అదేవిధంగా అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపశమనాన్నిస్తుందని చమర్తి తెలియజేశారు. అంతక ముందు సీఎం సహాయనిధి దరఖాస్తు చేసుకున్న వెంటనే ఆర్థిక చేయూత అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన సేవలు అందించాలి

## రాజంపేట సబ్ కలెక్టర్ భావన



సిద్ధవటం ఫిబ్రవరి 11(మనం న్యూస్)
మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సిద్ధవటం మండలంలోని వంతాటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి కోనకు ఈనెల 13 నుండి 16 తేదీ వరకు జరగ నున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేస్తామని రాజంపేట సబ్ కలెక్టర్ భావన తెలిపారు నిత్య పూజ కోనలో బుధవారం ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశం లో ఆమె మాట్లాడుతూ భక్తుల కోసం పంచలింగాల గుడి వద్ద మరియు సన్నిధానంలో 2 వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పి కొత్తపల్లి వైద్య సిబ్బందికి సూచించారు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని, పంచలింగాల గుడి వద్ద చిన్న చిన్న దుకాణదారులు భక్తులకు ఇబ్బంది లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు పంచలింగాల గుడి వద్ద నుండి సన్నిధానం వరకు రాత్రి వేళలో భక్తులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సన్నిధానంలో తోపులాటలు జరగకుండా ప్రతి ఒక్కరికి దర్శనం కలిగే విధంగా క్యూ లైన్ ఏర్పాటు చేయాలని పంచలింగాల గుడి వద్ద భక్తులు వెళ్లే కాలినడకన మార్గంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని క్యూ లైన్‌లో ఉన్న భక్తులకు శీతల పానీయాలు మజ్జిగ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్టీవో జాన్ ఇర్విన్ ఏ ఎస్ పి, మనోజ్ రామ్, నాథ్ హెగ్డే, సబ్ డి ఎఫ్ ఓ స్వామి వివేకానంద, విద్యుత్ ఏడి, సుబ్రహ్మణ్యం, ఆర్ అండ్ బి డి ఈ షేక్ షావలి, మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు, ఫారెస్ట్ రేంజర్ కళావతి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు, ఎస్సై హారిక ఇంచార్జ ఈవో శ్రీధర్, డిఆర్ఓ ఓబులేసు ఆర్ ఐ ప్రసాద్ , డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్, ఏపీవో నరసింహులు, ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ తదితర మండల అధికారులు ఆలయ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.





# మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు నారా లోకేష్ కృషి





రాజంపేట మనం న్యూస్ ఫిబ్రవరి 11: రాష్ట్రంలో విద్యార్థుల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. బుధవారం రాజంపేటలో టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బందులు జరగకుండా చదువుకోవడానికి వీలు ఉండాలని పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ను 1200 కోట్ల రూపాయలు విడుదల

**రేవూరి వేణుగోపాల్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

చేసినందుకు విద్యార్థులు తరపున విద్యార్థులు తల్లిదండ్రుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. జగన్ ఫీజు రియంబర్స్మెంట్ పై మూర్ఖపు నిర్ణయం వల్ల ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, అప్పుల పాల య్యారని, ఎంతోమంది విద్యార్థులు చదువులు ఆపేశారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో తన స్వార్థానికి త్రైమాసకం అని ఒక నెపం పెట్టి విద్యార్థులు తల్లిదండ్రులు అకౌంట్లో ఫీజు రియంబర్స్మెంట్ వేస్తానని దొంగ కబుర్లు చెప్పి మాయమాటలు చెప్పి విద్యార్థులు నమ్మించి మోసం చేసిన ఘనుడు జగనన్నారు. నారా లోకేష్ యువగలం పాద యాత్రలో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం రియం బర్స్మెంట్ను పాత విధానంలోనే అందిస్తున్నారు అన్నారు. విద్యార్థులకు కాలేజీ యాజమాన్యాలకు ఫీజు లావాదేవీలు లేకుండా నేరుగా కాలేజ్ అకౌంట్లోనే డబ్బులు వేసి విద్యా ర్థులు మానసిక స్థితిని మెరుగుపరిచారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 1800 కోట్ల రూపాయలు రియంబర్స్మెంట్ను విడుదల చేయడం జరిగిందని అన్నారు టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట నియోజక వర్గం అధికార ప్రతినిధి సురేష్, రాహుల్ ,రఫీ, చంద్ర పాల్గొన్నారు,

# ఎస్వీ కళాశాలలో వీడ్కోల కార్యక్రమం








రైల్వేకోడూరు, ఫిబ్రవరి 11, మనం న్యూస్
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక ఎస్వీ జూనియర్ కళాశాల లో కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు నిర్వహించిన 32వ ఫేర్వెల్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి బాధ్యులు, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి టిడిపి మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ముక్కా వరలక్ష్మికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, డైరెక్టర్ వసుంధర ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను ఆశీర్వదించి తమ విద్యాభ్యాసం లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగా లని, విద్యార్థిని విద్యార్థులు రానున్న పరీక్షల లో మీయొక్క ప్రతిభ చూపి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అంతేకాకుండా ప్రస్తుత కాలంలో పోటీతత్వం పెరిగిందని కాలానికి తగ్గట్టు మనం నడుచుకోవాలని భవిష్యత్తు అంతా సస్యశ్యామలం కావాలని మీరంతా ఉన్నత స్థాయిలో ముందుకు కొనసాగాలని ఆమె ఆకాంక్షిస్తూ అభినందిం చారు.

ఈ కార్యక్రమంలో ఎస్ వి కళాశాల విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ

సిద్ధవటం ఫిబ్రవరి 11(మనం న్యూస్ ) ఈనెల 15న మహా శివరాత్రి ఉత్సవాలు సందర్భం గా, సిద్ధవటం మండలము, వంతాటిపల్లె గ్రామ శివారు శ్రీలంకమల్ల అభయారణ్యం లో వెలిసిన శ్రీ నిత్యపూజస్వామి కొనలో బందో బస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ రాజంపేట ఏఎస్పీ రామ్‌నాథ్ మనోజ్ హెగ్డేతో కలిసి పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ ప్లేస్, కోనలో స్వామి దగ్గరికి భక్తులు వెళ్లే మార్గములో ట్రాఫిక్ అంతరాయం కలగ కుండా తదితర అంశాలపై సమగ్రంగా పరిశీ లించి పోలీస్ అధికారులకు పటిష్టమైన బందో బస్తు ఏర్పాటు చేయాలని తగు సూచనలు, జాగ్రత్తలను తెలియజేశారు. ఎస్పీ నిత్యపూజస్వామి వారిని దర్శనం చేసుకున్నారు.



ఆలయ పూజారులు ఎస్పిని శాలువాతో సత్క రించి, దేవాలయ విశిష్టతను వివరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని, భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకొని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఎస్పి అధికారుల ను ఆదేశించారు. రాజంపేట సబ్ కలెక్టర్ భావన, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ గారు, కడప స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీ సుధాకర్, కడప స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు సదాశివయ్య, ఈదుర్ బాషా,ఒంటిమిట్ట సీఐ, నందలూరు ఎస్సై సిద్ధవటం ఎస్సై పాల్గొన్నారు.






# వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు డ్రోన్ సేవలను పెంచాలి

**బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం పై నివేదికను వెంటనే సిద్ధం చేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

రాయచోటి ,మనం న్యూస్ ఫిబ్రవరి 11, అన్నమయ్య జిల్లా. వ్యవసాయాన్ని లాభా సాటిగా చేసేందుకు డ్రోన్ సేవలను పెంచాలని, పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని, బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం పై నివేదికను వెంటనే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా వ్యవసాయ శాఖ , జిల్లా ఉద్యాన శాఖ , సిరి కల్చర్, ఏపీఎమ్ఐపి, పశుసంవర్ధక శాఖ,మత్స్య శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, డి.ఆర్.డి.ఏ, మార్క్ఫెడ్ డిఎం, ప్రైమరీ సెక్టార్ల అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, విలేజ్ అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ముఖ్యంగా వెనుకబడిన మండలాల్లో నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే వంద శాతం పంట నమోదు పూర్తయిన ఆర్ఎస్కేల ఇంచార్జ్లను, పెండింగ్ ఉన్న ఆర్ఎస్కేలకు డిప్యూట్ చేసి, ఫిబ్రవరి 20వ తేదీలోపు పంట నమోదు కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. పీఎంకిసాన్ పథకం అమలుపై మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఇప్పటివరకు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించకపోతే, మార్చి నెలలో జమ కావాల్సిన పీఎంకిసాన్ నిధులు జమ కావని, కాబట్టి సంబంధిత రైతులను వెంటనే గుర్తించి, వారికి తక్షణమే రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో యూరియా కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. 1,000 మెట్రిక్ టన్నుల యూరియా రాబోయే పది రోజుల్లో జిల్లాకు చేరనుందని, అవసరమైన దానికన్నా ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్కు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వివరించారు. డ్రోన్ ఉబెరైజేషన్ సేవలపై మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో అందుబాటులో ఉన్న డ్రోన్ సేవలను రైతులు వినియోగించుకొని, తమ పొలాల్లో తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో మందుల పిచికారీ చేసుకోవచ్చని తద్వారా మందులు ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. రైతులు ఈ ఆధునిక సాంకేతిక సేవలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఉద్యానవన పంటల సాగుకు రైతులకు ప్రోత్సహించి,అధిక సాగు చేసే విధంగా అవగాహన కల్పించే చూడాలని ఆర్.ఎస్.కె వారిగా మాస్టర్ షీట్ లో రైతు పేరు, మొబైల్ నెంబర్, సర్వేనెంబర్ తదితర వివరాలను నమోదు చేసే విధంగా చూడాలని ఆదేశించారు. సిరికల్చర్, మైక్రో ఇరిగేషన్, మార్కెటింగ్, కో-ఆపరేటివ్ అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే విధంగా పనిచేయాలని ఆదేశించారు. బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం సంబంధించిన నివేదికలను త్వరితగతిన తయారుచేయాలని, బర్డ్ ఫ్లూతో నష్టపోయిన కోళ్ల ఫారాలకు సప్లై చేసిన ప్రాంతాల నుండి ఎవరూ కొనుగోలు చేయకుండా, అలాగే ఆ రూట్ లోని సంబంధిత చెక్ పోస్టుల నందు సప్లై కాకుండా అలాంటి వాహనాలను అనుమతించకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్యాబ్ బుకింగ్ తరహాలో వ్యవసాయ యంత్ర సేవలు పోస్టర్ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. శివ నారాయణ, ఉద్యాన శాఖ , సిరి కల్చర్,ఏపీఎమ్ఐపి ,పశుసంవర్ధక శాఖ,మత్స్య శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, డి ఆర్ డి ఎ మార్క్ఫెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మగ్గం గతి తప్పుతోంది.. నేతన్న బతుకు చితికిపోతోంది!





## ముడిసరుకు ధరల సెగతో కుదేలవుతున్న చేనేత రంగం

సిద్ధవటం ఫిబ్రవరి 11(మనం న్యూస్)

“చిటపట మగ్గం.. అల్లేను వస్త్రం“ అన్న నానుడి కడప జిల్లా చేనేత గ్రామాల్లో మారుమోగడం తగ్గిపోతోంది. మాధవరం పట్టు చీరల మెరుపులు, జమ్మలమడుగు నూలు వస్త్రాల నాణ్యత వెనుక ఉన్న నేతన్న కళ్ళలో ఇప్పుడు కన్నీరే కనిపిస్తోంది. ఒకప్పుడు వేలాది కుటుంబాలకు జీవనాధారమైన ఈ వృత్తి, నేడు పెరుగుతున్న ముడిసరుకు ధరలు మరియు మారుతున్న మార్కెట్ పరిస్థితుల మధ్య మనుగడ కోసం పోరాడుతోంది.

**ఆకాశన్నంటుతున్న ధరలు - అట్టడుగున కూలి**

గడిచిన రెండేళ్లలో (2024 నుండి 2026 వరకు) నూలు మరియు పట్టు ధరలు ఊహించని రీతిలో పెరిగిపోయాయి. 2024లో కేజీ రూ.2,500 ఉన్న పట్టు, నేడు రూ 3,500 దాటడంతో చిన్న చిన్న మగ్గాల యజమానులు పెట్టుబడి పెట్టలేక కుదేలవుతున్నారు. మరోవైపు రసాయన రంగుల ధరలు కూడా 30% పైగా పెరిగాయి. కానీ, నేతన్నకు అందే కూలి మాత్రం పెరగకపోవడం గమనార్హం. ఒక చీర నేయడానికి వారం రోజుల శ్రమ పడితే, దానికి వచ్చే కూలి వారి కుటుంబ పోషణకు ఏమాత్రం సరిపోవడం లేదని మాధవరంకు చెందిన ఓ వృద్ధ నేతన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**యంత్రాల జోరు.. చేనేత బేజారు**

పవర్ లూమ్స్ (విద్యుత్ మగ్గాల) ద్వారా తయారయ్యే చౌకబారు వస్త్రాలు ‘హ్యాండ్లూమ్‘ పేరుతో మార్కెట్లోకి రావడంతో అసలైన చేనేత కార్మికులకు గిరాకీ తగ్గుతోంది. జిల్లాలోని ప్రొద్దుటూరు, వేపరాల ప్రాంతాల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. నాణ్యత తెలిసిన వినియోగదారులు కూడా ధర తక్కువగా ఉన్న వాటికే మొగ్గు చూపుతుండటంతో, కళాత్మకమైన చేనేత వస్త్రాలు మూలపడ్డాయి.

**అప్పుల ఊబిలో కుటుంబాలు**

“నేతన్న నేస్తం“ వంటి పథకాలు కొంత ఉపశమనాన్ని ఇస్తున్నప్పటికీ, అవి కేవలం మగ్గం ఉన్న వారికే పరిమితమవుతున్నాయి. జిల్లాలో సుమారు 9 వేల కుటుంబాలు ఈ వృత్తిపై ఆధారపడి ఉండగా, నేటికీ అనేక కుటుంబాలు సొంత ఇల్లు లేక, ఇరుకైన గదుల్లోనే మగ్గాలను ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆరోగ్యం దెబ్బతినడం (వెన్నునొప్పి, కంటి చూపు మందగించడం) మరో ప్రధాన సమస్యగా మారింది.

**యువత విముఖత**

వృత్తిలో ఆదాయం లేకపోవడం, శ్రమ ఎక్కువ కావడంతో కొత్త తరం ఈ వృత్తికి దూరమవుతోంది. జిల్లాలోని చేనేత గ్రామాల్లోని యువత భవన నిర్మాణ కూలీలుగా లేదా పట్టణాలకు వలస వెళుతున్నారు. ప్రభుత్వం ముడిసరుకుపై మరిన్ని సబ్సిడీలు ఇచ్చి, నేరుగా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తే తప్ప ఈ చారిత్రక కళను కాపాడుకోవడం కష్టమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# గుర్రప్ప గారి పల్లెలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తల సమావేశం



**పాల్గొన్న కుటుంబ సాధికార సారథులు , కార్యకర్తలు, సీనియర్ నాయకులు**

**పల్లెల వారిగా సమస్యల పరిష్కారం పై చర్చ**

**ఉత్సాహంగా పాల్గొన్న తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులు**

వీరబల్లి ,మనంన్యూస్, ఫిబ్రవరి 11, కడప జిల్లా.

రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు మండలం లోని గుర్రప్ప గారి పల్లె గ్రామపంచాయతీకి సంబంధించి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సమావేశాన్ని శనివారం మధ్యాహ్నం ఎగువ కోనేటి వాండ్లపల్లి పల్లి వద్ద నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కుటుంబ సాధికార సారధులతోపాటు వివిధ కమిటీలకు సంబంధించిన కార్యవర్గం సభ్యులు, బూత్ కన్వీనర్ లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు జి .వీరామృత నాయుడు అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. పల్లెల వారిగా కార్యకర్తలు తెలియజేసిన సమస్యల పరిష్కారం పై, తెలుగుదేశం పార్టీ పటిష్టతపై మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు సమావేశంలో చర్చించడం జరిగింది. కుటుంబ సాధికార సారధులు, బూత్ కన్వీనర్లు పార్టీ కోసం ఏ విధంగా పని చేయాలి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసి , వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ఆయన వివరించారు. ఈ సమావేశంలో మాజీ మండల టిడిపి అధ్యక్షులు వై రెడ్డప్ప రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బరామ రాజు, ప్రధాన కార్యదర్శి వాసుదేవరాజు, యూనిట్ ఇంచార్జ్ రెడ్డయ్య రాజు, బూత్ కన్వీనర్లు నాగప్ప నాయుడు, బాలరాజు, రామకృష్ణంరాజు, వెంకటరమణ, సీనియర్ నాయకులు సుధాకర్ రాజు, గంగయ్య, వీరనాగి రెడ్డి, శ్రీనివాసులు, రెడ్డప్ప నాయుడు, రామప్ప నాయుడు , చంద్రశేఖర్ రాజు,నాగభూషణం నాయుడు సుబ్బయ్య జనార్ధన్ నాయుడు, రమణ ,వై చెన్నయ్య, రామకృష్ణంరాజు ,భాస్కర్ రాజు , మహేంద్ర,,వెంకట్ ,సుబ్బరామ, గిరి, మహేష్ ,రాజరాజు, పెద్ద రెడ్డయ్య, కేశవులు, కిషోర్, జయ పెద్ద సంఖ్యలో యువకులు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# 8 నెలలుగా జీతాలు చెల్లించని వైనం

## నిరసన బాట పట్టిన రైల్వేకోడూరు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య శ్రామికులు

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 11, మనం న్యూస్: తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక గ్రామపంచాయతీలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ శ్రామికులకు ఎనిమిది నెలలు జీతాలు చెల్లించడం లేదంటూ 43 మంది శ్రామికులకు పిఎఫ్ జమ చేయడం లేదని గత రెండేళ్లుగా పనిముట్లు మరియు ఇతర సామాగ్రి యువకపోవడం వల్ల ఆర్ ఎం టి యు తిరుపతి జిల్లా కన్వీనర్ దాసరి జయచంద్ర ఆధ్వర్యంలో నిరసన బాట పట్టారు. ఈ నిరసన కార్యక్రమం రైల్వేకోడూరు గ్రామపంచాయతీ ఎదుట శ్రామికులు వారి యొక్క విధులను నిర్వర్తించి అనంతరం నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి జయ చంద్ర మాట్లాడుతూ స్వచ్ఛభారత్ శ్రామికులకు ఎనిమిది నెలలుగా జీతాలు చెల్లించకపోతే ఏ విధంగా వాళ్ళు వారి కుటుంబాలను పోషించుకుంటారని ఎలా బ్రతుకుతారని ఈరోజు రైల్వేకోడూరు పారిశుద్ధ్యరంగంలో సస్యశ్యామలంగా ఉంది అంటే కారణం ఈ శ్రామికులేనని వీరిక మీరు ఇలా చేయాలంటూ త్వరలో వారి జీతాలు చెల్లించి వారిని వారి కుటుంబాలు అందుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నియోజకవర్గ కన్వీనర్ ఎస్ చెన్నయ్య, పెంచలమ్మ, పెంచలయ్య, పార్వతి, చెన్నమ్మ, దేవమ్మ, వెంకట శేషమ్మ, యానాదమ్మ పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు స్పెషల్ బస్సులు:ఆర్డీఓ



సిద్ధవటం ఫిబ్రవరి 11(మనం న్యూస్): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు 40 స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశామని కడప ఆర్టీసీ డిఎం కన్యాకుమారి తెలిపారు మండలంలోని వంతాటిపల్లి గ్రామ సమీపంలోని ఆశ్రమం వద్ద బుధవారం ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిత్య పూజేశ్వర కోనకు 40 ఆర్టిసి బస్సులు ఏర్పాటు చేశామని శని ఆది సోమ 3 రోజులపాటు ఏర్పాటు చేశామని కడప ఆర్టిసి బస్టాండ్ నుండి బయలుదేరి సిద్ధవటం గ్రామ శివారులోని షాది ఖానా వద్ద ఆర్టిసి కంట్రోల్ పాయింట్ వద్దకు చేరుకుంటాయని భక్తులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మహిళలకు శ్రీ శక్తి పథకం కింద ఉచిత ప్రయాణం వెసులుబాటు కల్పించా మన్నారు ఈ కార్యక్రమంలో కంట్రోలర్ మల్లికార్జున, ఆర్టీసీ యూనియన్ ఎంప్లాయ్ బాల వెంకటేశు పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించి ప్రాణాలను రక్షించుకోండి:సీఐ



ముద్దనూరు, ఫిబ్రవరి, 11, (మనం న్యూస్): ద్విచక్ర వాహనదారులు రహదారి నియమాలను పాటించి హెల్మెట్ ధరించి వారి విలువైన ప్రాణాలను రక్షించుకోవాలని, సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి నేరకాల ఉచ్చులో పడకూడదని బుధవారం సిఐ నగేష్ బాబు మండలంలోని ఉప్పులూరు గ్రామంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో, పని ప్రదేశాలలో వేధింపులకు గురవుతున్న ప్రతి మహిళా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన శక్తి యాప్ తమ ఫోన్లలో ఇన్స్టాల్ చేసుకుని విపత్కర సమయాలలో వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ చిత్ర పటానికి పాలాభిషేకం

పెనగలూరు( ఫిబ్రవరి 11),మనం న్యూస్:రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చిత్ర పటానికి పెనగలూరు మండల పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకాన్ని నిర్వహించారు. బుధవారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ చిత్ర పటానికి పాలాభిషేకం అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు రూ.1200కోట్లు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని పేద విద్యార్థుల కుటుంబాలలో సంతోషాన్ని నింపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు నాగినేని రామ్ ప్రసాద్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల రవి కుమార్, తుమ్మల రమణయ్య నాయుడు, పాలూరి సుధాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జీ పుచ్చకాయల సుబ్రహ్మణ్యం, గంగాధర్, తాటి బోయిన ధనయ్య, నాగినేని మురళీ,కొండ్లగారి వెంకటయ్య, రాజంగారి పెంచలయ్య పాల్గొన్నారు.





# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారుల నిర్మాణమే కీలకం

**మొలకలచెరువు మండలంలో నరేగా నిధులతో నిర్మించిన రహదారిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



రాయచోటి ,మనం న్యూస్ ఫిబ్రవరి 11, అన్నమయ్య జిల్లా, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారుల నిర్మాణమే కీలకమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలోని మూలకలచెరువు మండలంలో 90 లక్షల రూపాయల నరేగా నిధులతో... కదిరి రోడ్డు నుండి కనుగొండ రాయ స్వామి దేవాలయం వరకు నిర్మించిన రహదారిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నరేగా నిధులతో నిర్మించిన రహదారులపై పలు వివరాలను జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి దయాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఈ సంవత్సరం మార్చిలోగా 51 కోట్ల రూపాయల నరేగా నిధులతో పూర్తి చేయాల్సిన రహదారుల నిర్మాణాలను మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొత్తంగా 2025-26వ సంవత్సరానికి 75 కోట్ల రూపాయల నరేగా నిధులతో రహదారుల నిర్మాణం పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కార్యక్రమంలో పూర్తి చేయాల్సిన 17 పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా నిర్మాణంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని, ప్రతి దశలో సాంకేతిక ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీ ప్రజలు నివసించే గ్రామాలతో అనుసంధానం కల్పించే రహదారులకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద తక్షణ అనుమతులు పొంది పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వెనుకబడిన వర్గాల నివాస ప్రాంతాలకు మౌలిక వసతులు చేరే విధంగా ప్రాధాన్యతా క్రమంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి అనుమతులు పొంది పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదల మరియు సామాజిక అభివృద్ధి సాధనలో మౌలిక సదుపాయాల నిర్మాణమే కీలకమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సుండుపల్లి పింఛా ప్రాజెక్ట్ సమీపంలో ఎర్రచందనం అక్రమ రవాణా భగ్నం

**రూ.1.65 కోట్ల విలువైన 72 ఎర్రచందనం దుంగలు స్వాధీనం- ట్రాక్టర్‌ట్యాంకర్ సీజ్ నలుగురు స్మగ్లర్లు అరెస్ట్**







సుండుపల్లె మనం ఫిబ్రవరి11, కడప జిల్లా: సుండుపల్లి మండలం పింఛా ప్రాజెక్ట్ సమీపంలో సినీ ఫక్కీలో ఎర్రచందనం అక్రమ రవాణా ఘటన వెలుగులోకి వచ్చింది. టాస్క్ ఫోర్స్ పోలీసులు ట్రాక్టర్‌ట్యాంకర్ ద్వారా తరలిస్తున్న రూ.1.65 కోట్ల విలువైన 72 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లు, ఇద్దరు చిత్తూరు జిల్లా వాసులను అరెస్ట్ చేశారు. 11-02-2026 తెల్లవారుజామున అటవీ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా నలుగురు నిందితులు పట్టుబడ్డారు. ప్రధాన స్మగ్లర్ల కోసం ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగుతోంది. కేసు ఛేదించిన తిరుపతి టాస్క్ ఫోర్స్ సిబ్బందిని హెడ్ సుబ్బారాయుడు ఐపీఎస్ అభినందించారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

**– టీడీపీ మండల అధ్యక్షులు ఎంజర్ల నారాయణ రెడ్డి**



పెనగలూరు(ఫిబ్రవరి 11),మనం న్యూస్:అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎంజర్ల నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కమిటీ, గ్రామ కమిటీ సభ్యులు ఎంపీడీవో విజయారావు తో కలిసి మండల సమస్యలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలని, అభివృద్ధి పనుల్లో అధికారుల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ను సన్మానించి పుష్ప గుచ్చాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల రవి కుమార్, మండల ఉపాధ్యక్షులు నాగినేని రామ్ ప్రసాద్ నాయుడు, కొండ్లగారి వెంకటయ్య, రాజంగారి పెంచలయ్య, తుమ్మల రమణయ్య నాయుడు, పాలూరి సుధాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జీ పుచ్చకాయల సుబ్రహ్మణ్యం, గంగాధర్, కొత్త పెద్ద కృష్ణయ్య, శ్యామా మోహన్ నాయుడు, తాటి బోయిన ధనయ్య, నాగినేని మురళీ, నాగేశ్వర నాయుడు, జిలకర నాగేంద్ర, జయరామయ్య నాయుడు, వంట రమణ, సిద్దవరం వెంకటేశ్వర రెడ్డి, రామ్మోహన్ నాయుడు మద్దెల కృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడు నడయాడిన పుణ్యభూమి ద్వారక దేవాలయం

**పోర్‌బందర్‌లో గాంధీజీ జన్మస్థలాన్ని సందర్శించిన శ్రీకాంత్ రెడ్డి**



రాయచోటి ,మనం న్యూస్ , ఫిబ్రవరి 11, అన్నమయ్య జిల్లా.

వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సతీసమేతంగా గుజరాత్ రాష్ట్రంలోని ప్రముఖపుణ్యక్షేత్రాలను భక్తిశ్రద్ధలతో దర్శించారు. శ్రీకృష్ణుడి నడయాడిన పవిత్రక్షేత్రం ద్వారక, రుక్మిణీ మాత ఆలయాలను, బేట్ ద్వారక లను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 12 జ్యోతిర్లింగాల లో ప్రముఖమైన సోమనాథేశ్వర మరియు నాగేశ్వర జ్యోతిర్లింగాలను వారు దర్శించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ జన్మస్థలమైన పోర్‌బందర్‌ను సందర్శించి, ఆయన జన్మించిన గృహాన్ని సందర్శించి, దేశానికి సత్యం, అహింస మార్గాలను చూపిన ఆ మహనీయుని స్మరించుకున్నారు. గుజరాత్ రాష్ట్ర అభివృద్ధిపై స్పందించిన శ్రీకాంత్ రెడ్డి, పారిశ్రామిక మరియు వ్యవసాయ రంగాల్లో గుజరాత్ రాష్ట్రం ఎంతో పురోగతి సాధించిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని అభిప్రాయపడ్డారు. గుజరాత్ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా పారిశ్రామిక, వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని తన సంకల్పమని ఆయన తెలిపారు. భగవంతుని అనుగ్రహంతో ప్రజలందరూ సంతోషంగా,సుభిక్షంగా జీవించాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# రేపు పుల్లయ్య స్వామి ఆరాధన ఉత్సవం



సిద్ధవటం ఫిబ్రవరి 11(మనం న్యూస్) కడప చెన్నై జాతీయ రహదారి బాకరాపేట శివారులో భాకరాపేట లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ భవానిశంకర స్వామి మరియు అవధూత పుల్లయ్య స్వామి ఆరాధన ఉత్సవం (వెంకటరాజయ్య) ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం స్వామి వారిని పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుండి మేళ తాళాలతో స్వామి వారి ఊరేగింపు , తదుపరి 12గం!! నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమము జరుపుటకు గ్రామస్తులు నిర్ణయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని జయప్రదం చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు తెలిపారు.

# రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన శ్రీ విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు





రాజంపేట ఫిబ్రవరి 11(మనం న్యూస్) : అపెక్స్ ఇనిస్ట్యూట్ ఆఫ్ మాథ్స్ అండ్ సైన్స్ వారి ఆధ్వర్యంలో జరిగిన కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకును శ్రీవిద్యానికేతన్ హై స్కూల్ రాజంపేటకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఐ. యస్విత సాయి సాధించింది. అలానే జోనల్ లెవెల్‌లో 6వ ర్యాంకు కే.త్రిలోచన్ సాధించారు. రాష్ట్రస్థాయిలో తమ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డు పొందినందుకు శ్రీవిద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ అబ్బూరి ప్రభాకర్ నాయుడు, ప్రిన్సిపల్ ఎల్ సుప్రియ అభినందించారు. రాష్ట్రస్థాయిలో అవార్డులు సాధించిన విద్యార్థులకు భారతీయ విద్యా భవన్ హైదరాబాదులో ఈనెల 23వ తేదీ అవార్డులు ప్రధానం చేయబడినని అపెక్స్ ఎడ్యుకేషనల్ సంస్థ నిర్వాహకులు తెలిపారని శ్రీవిద్యానికేతన్ యాజమాన్యం తెలిపింది.